


కందుకూరులో మాట్లాడుతున్న సబితా ఇంద్రారెడ్డి



కందుకూరు మండల కేంద్రంలో నివాళులర్పిస్తున్న నాయకులు

# దళితులకు ఇచ్చిన హామీ మర్చిన రేవంత్ సర్కార్

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు, ఏప్రిల్ 14 .దళితులకు ఇచ్చిన హామీని రేవంత్ సర్కార్ మర్చిపోయినట్లు మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు . నియోజకవర్గంలోని కందుకూరు మండలం కొత్తూరు చౌరస్తాలో బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దండా వేసి దండం పెట్టడం కాదని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా మరిచిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో దళిత బంధు పథకం ద్వారా దశలవారీగా 10 లక్షల రూపాయలు దళితులకు వ్యాపార నిమిత్తం మంజూరు చేసినట్లు తెలిపారు . కానీ ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం పది లక్షలు నుండి 12 లక్షలు ఇస్తామని చెప్పినా, 16 నెలలు గడిచినా దళితులకు ఇచ్చిన హామీకి దిక్కు లేదని, అంబేద్కర్ జయంతి నాటికి ఒక్కరికి కూడా సహాయం అందలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం బాబాసాహెబ్ ఆశయాలను గౌరవించాలంటే మాటలకే పరిమితం కాకుండా వాటిని కార్యరూపంలో పెట్టాలని పేర్కొన్నారు. ప్రజలను మోసం చేయకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్, మహిళా విభాగం అధ్యక్షురాలు తాండ్ర ఇందిరమ్మ దేవేందర్ , సీనియర్ నాయకులు కాకి దశరథ ముదిరాజ్, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనాథ్‌రెడ్డి, రామ్‌రెడ్డి, గుయ్యని సామయ్య, పొట్టి ఆనంద్, సామ ప్రకాశ్ రెడ్డి, యాలాల శ్రీనివాస్ బర్కం వెంకటేష్, ఆనెగౌని దామోదర్ గౌడ్ , సురేష్, జంగయ్య, జైపాల్ రాయి చెట్టు యాదయ్య ,సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి, సురుసాని సుదర్శన్ రెడ్డి, మండల కృష్ణ శ్రీహరి, కొండల్ రెడ్డి, సదానంద గౌడ్, రామకృష్ణ ఉదయ్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



కందుకూరు కొత్తగూడలో నివాళులర్పిస్తున్న అంబేద్కర్ సంఘం నాయకులు

# దేశ ప్రజలందరి నాయకుడు అంబేద్కర్



సాహెబ్‌నగర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి


వనస్థలిపురం, ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పలువురు ఘనంగా నివాళులర్పించారు. సాహెబ్‌నగర్, హస్తినాపురం చౌరస్తాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాల వద్ద జయంతిని ఘనంగా నిర్వహించారు. సాహెబ్‌నగర్‌లో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ ప్రజలందరి నాయకుడు అంబేద్కర్ అన్నారు. ప్రజలందరికీ స్వేచ్ఛా సమానత్వం కోసం పోరాడిన సామాజిక యోధుడన్నారు. ప్రపంచ మేధావి మన దేశంలో పుట్టడం మన అదృష్టమన్నారు. అనంతరం బీఎన్‌రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్నలు వేర్వేరుగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, చింతల రవికుమార్, నాయకులు ముద్దగౌని సతీష్‌గౌడ్, జగ్‌మోహన్, యంజాల భిక్షపతి, గంగం శివశంకర్, కొంగరి మహేష్, నరేష్, పారంద శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

### హస్తినాపురంలో

హస్తినాపురం డివిజన్‌లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్ కాలనీలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్, సీనియర్ నాయకుడు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు నివాళులర్పించారు. హస్తినాపురం చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద పలువురు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చెన్నోజు శ్రీనివాసులు, నందిగామ వెంకటేష్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.




హస్తినాపురం చౌరస్తాలో అంబేద్కర్ కు నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు



సాహెబ్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తదితరులు

## భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు దిక్సూచి: రమణారెడ్డి



అంబేద్కర్ వాడలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి

చంపాపేట, ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత, రాజ్యాంగం ప్రపంచ దేశాలకు సైతం దిక్సూచి అని చంపాపేట మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి అన్నారు. చంపాపేట్ డివిజన్‌లోని అంబేద్కర్ వాడలో నిర్వహించిన వేడుకల్లో రమణారెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఉద్యమాలకు దశ దిశలను చూపిన స్ఫూర్తిదాత అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో అంబేద్కర్‌వాడ వాసులు సంజన్న, రాజు, నర్సింహా, జయరాజ్, జయన్న, బీసన్న నాగరాజు,తదితరులు పాల్గొన్నారు. కర్మన్‌ఘాట్ లో అంబేద్కర్ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మద్దెల నరేష్, గౌరీ దేవి రాజు, అంబేద్కర్ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో కర్మన్ ఘాట్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ముడుపు రాజ్ కుమార్ రెడ్డి , బీఆర్ఎస్ ఎల్బీనగర్ నగర్ యూత్ అధ్యక్షుడు రవి ముది రాజ్, డివిజన్ మాజీ అధ్యక్షుడు చీర శ్రీనివాస్, నాయకులు బొక్క సదానంద రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్న దానం నిర్వహించారు.

## వినాయక హిల్స్ కాలనీలో అంబేద్కర్‌కు ఘన నివాళి



అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాలనీ వాసులు

సిటీ బ్యూరో, ఏప్రిల్ 14 (నమస్తే తెలంగాణ): వినాయక హిల్స్ ఫేస్ టూ బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కులవివక్ష, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. దేశంలో సమానత్వాన్ని చాటిన మహనీయడని కొనియాడారు. కార్యక్రమంలో బీసీ అధ్యక్షుడు వెంకటేష్,సెక్రెటరీ మహేష్, కోశాధికారి బుచ్చిబాబు, గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎం .రమేష్, డాక్టర్ రాజు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి



మూసారాంబాగ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బుగుడాల సుదర్శన్, పగిళ్ల నర్సింగ్, చుక్క కృష్ణ టిన్ను సింగ్, నర్సింగ్, తదితరులు



ముసారాంబాగ్‌చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు రామకృష్ణ మాదిగ, రామచందర్ యాదగిరి తదితరులు

మలక్ పేట, ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని మలక్ పేట నియోజకవర్గంలోని మూసారాంబాగ్, పాత మలక్ పేట డివిజన్లలో దళిత సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. బీఆర్ఎస్ నాయకుడు, దళిత గిరిజన సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు బట్టు దాసురావు, బీఆర్ఎస్ మూసారాంబాగ్ డివిజన్ అధ్యక్షుడు చల్లూరి రఘునందన్ రెడ్డి, శశిధర్ రావు, బీఆర్ఎస్ గ్రేటర్ అడ్ హక్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు బుగుడాల సుదర్శన్, పాత మలక్ పేట డివిజన్ అధ్యక్షుడు చుక్క కృష్ణ, పగిళ్ల నర్సింగ్, టిన్ను సింగ్, నర్సింగ్‌రావు, మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్టుపాక ప్రభాకర్, మాదిగ కుల దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు రామకృష్ణ మాదిగ, మహిళా పాక రామ్ చందర్, బకరం యాదగిరి, నరసింహ, ఎమ్మార్పీఎస్ మలక్ పేట నియోజకవర్గం అధ్యక్షుడు బుగుడాల రాజు, మలక్ పేట నియోజకవర్గం ఇన్‌చార్జి




కూరెళ్ళ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతిలో నివాళులు అర్పిస్తున్న రాజ్యసభ సభ్యులు, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య తదితరులు

షేక్ అక్బర్, సీనియర్ నాయకుడు మందడి విజయసింహారెడ్డి, బద్దం సురేందర్ రెడ్డి, చిట్టంపల్లి కిరణ్ కుమార్, బొట్టు శ్రీనివాస్, చంద్రయ్య, నరేందర్, బాలకృష్ణ యాదవ్, జాఫర్, భాగ్యనగర జిల్లా ప్రధాన కార్యదర్శి సందడి సురేందర్ రెడ్డి, కోశాధికారి తుమ్మలపల్లి రమేష్ రెడ్డి, కార్పొరేటర్ భాగ్యలక్ష్మి మధుసూదన్ రెడ్డి, తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెళ్ళ మహేష్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈర్ల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గార సతీష్, కూరెళ్ళ ఉదయ్‌కుమార్ నిమ్మల సతీష్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చెకోలేకార్ శ్రీనివాస్, ముసరాంబాగ్ డివిజన్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ గౌడ్ , అంబేద్కర్ సేన నాయకులు సదానందం, హరికిషన్ బాలే రావు, తదితరులు ముసారాంబాగ్‌చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెళ్ళ మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలకు రాజ్యసభ సభ్యులు, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య హాజరై అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.



నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ ముసారాంబాగ్ డివిజన్ అధ్యక్షుడు చెల్లూరి రఘునందన్ రెడ్డి, దళిత గిరిజన సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు బట్టు దాసురావు తదితరులు



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న చిట్టుపాక ప్రభాకర్, రాష్ట్ర ఎస్సీ విభాగం కన్వీనర్ బోనగిరి చంద్రశేఖర్, మొండి శ్రీనివాస్ తదితరులు



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సీనియర్ నాయకుడు మందడి విజయసింహారెడ్డి, బద్దం సురేందర్ రెడ్డి, చిట్టెంపల్లి కిరణ్ కుమార్, తదితరులు

# ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి

మన్సూరాబాద్, ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని సోమవారం ఎల్బీనగర్ లో ఘనంగా నిర్వహించారు. ఎల్బీనగర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ఉత్సవాల కమిటీ కోఆర్డినేటర్ ఆడాల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వందలాదిమంది హాజరై బాబాసాహెబ్‌కు నివాళులర్పించారు.

ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ గుప్తా, తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామిరెడ్డి, మాజీ ఎంపీ సర్వే సత్యనారాయణ, టీపీసీసీ ప్రచార కమిటీ అధ్యక్షుడు మధుయాష్కి గౌడ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు కొప్పుల నరసింహారెడ్డి, చింతల అరుణ, దర్పల్లి రాజశేఖర్ రెడ్డి తదితరులు కార్యక్రమానికి వేరువేరుగా హాజరై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి సుమారు 100 మంది హాజరై రక్త దానం చేశారు.



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి



రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎల్బీనగర్ సీఐ వినోద్ కుమార్

# అంబేద్కర్ ఆశయాలను ఆచరించాలి



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సామ సుందర్ రెడ్డి తదితరులు

సైదాబాద్, ఏప్రిల్ 14: భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని బీఆర్ఎస్ పార్టీ యాకత్ పుర నియోజకవర్గం ఇన్‌చార్జి సామ సుందర్ రెడ్డి అన్నారు సోమవారం అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ఐ ఎస్ సదన్ డివిజన్ పరిధిలోని డి ఎస్ నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను యువత ముందు తీసుకెళ్లాలని, అప్పుడే సమాజం అని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ పార్టీ ఐ ఎస్ సదన్ డివిజన్ అధ్యక్షులుడు మెట్టు భాస్కర్ రెడ్డి, హరినాథ్, సద్దాం తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

### సైదాబాద్ డివిజన్‌లో

సైదాబాద్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సైదాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణ లతా రెడ్డి విగ్రహానికి, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వర్ణలతారెడ్డి మాట్లాడుతూ, భారతీయ సమాజానికి బీఆర్ అంబేద్కర్ చూపించిన మార్గం ఎప్పటికీ ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో సైదాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పగిళ్ల శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ ఠాకూర్, నందు విశ్వశాంతి, శ్రీరామ్, పరమేష్ ముదిరాజ్, రమేష్, కిషోర్, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

మదన్నపేట చంద్రయ్య హట్స్ లో రేపాక రవి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అదే విధంగా భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు నిరంజన్ యాదవ్ ఆధ్వర్యంలో సైదాబాద్ మా, అక్బర్ బాగ్ ప్రాంతాలకు చెందిన బీజేపీ నాయకులు లింగాల హరి గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, మహేష్, అరవింద్ తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.




మాదన్నపేట చంద్రయ్య హట్స్ వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న రేపాక రవి, తదితరులు



సైదాబాద్ చౌరస్తాలో డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలత రెడ్డి, తదితరులు

## వైన్స్ షాప్‌లను బంద్ పెట్టాలి: బీఎస్పీ



సీఎం కి రాసిన లేఖను అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రదర్శిస్తున్న బీఎస్పీ నాయకులు అల్గోల రమేష్, తదితరులు

సైదాబాద్, ఏప్రిల్ 14 : అంబేద్కర్ జయంతి సందర్భంగా నాయకులందరూ ఆయనకు నివాళులర్పిస్తుండగా, బహుజన సమాజ్ పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు. దీంతో బీఎస్పీ, కాంగ్రెస్ పార్టీల నాయకుల మధ్య స్వల్ప వాగ్వివాదంతో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. పోలీసులు జోక్యం చేసుకొని ఇరు పార్టీల నాయకులకు సర్ది చెప్పి పంపించి వేసిన సంఘటన సోమవారం సైదాబాద్ కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చోటు చేసుకుంది. అంబేద్కర్ జయంతి సందర్భంగా సైదాబాద్ కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి బహుజన సమాజ్‌పార్టీ మలక్‌పేట నియోజకవర్గం ఇన్‌చార్జి అల్గోల రమేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విగ్రహం ఎదుట సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ జయంతి రోజున వైన్స్ షాప్‌లను బంద్ చేయాలని బీఎస్పీ పార్టీ తరపున గతంలోనే ప్రభుత్వానికి లేఖ రాశామని తెలిపారు. మద్యం షాపులను మూసివేయాలని కోరుతూ ప్రభుత్వానికి రాసిన లేఖను ప్రదర్శిస్తూ నిరసన తెలుపుతున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ జయంతి రోజున వైన్స్ షాపులను బంద్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంబేద్కర్ జయంతి రోజున వైన్ షాపులు బంద్ చేస్తూ ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు.